1. మందమతులగు వారలు – మూర్ఖత్వంబు – నొందు నెల్ల జనంబులు = వందుచుఁ గుందుచు – వన గిరి కందరము – లందు నున్న సకల – మౌ మోటుజన మెరుఁగఁ = పొందుగాఁ ప్రభు యే సొసంగెడు – సుందరం బగు సత్య వాక్యం – బందుకొని చాటించుచుండెడు – అంద మగు బోధ కుల పాదము॥లెంతో॥

2. మదిలోఁ ప్రభుని నమ్మిన – పాపుల నెల్లఁ – తుదిని మోక్ష పదమ్మున = విదితమ్ముగాఁ జేర్చి – ప్రీతిఁ జూపున టంచు – ఇదిగో రమ్మని క్రీస్తు – పద సన్నిధిని జేర్ప = సదయులై శుభవార్తమానము = ముదమునను మదిలోన నిడి కొని – పదిలముగఁ ప్రకటించుచుండెడి – విదితు లగు బోధకుల పాదము ॥లెంతో॥

3. యేసు క్రీస్తు రారాజై – యున్నాఁడనుచు – భాసురంబుగఁ దెల్పుచు = వాసిగాఁ ప్రభు యేసు – వసుధ రక్షకుఁడనుచు – యీ సువార్తను జాతి యిచట నెమ్మదినొంద = దోసకారి జనంబు లందరి – కీ సుమంగళ వార్తఁ దెలుపుచు – దోస మంతయుఁ బాపు మన ప్రభు – యేసుఁ జూపెడు వారి పాదము ॥లెంతో॥

–మేడికాయల సాధువు

## 268 సభకాపరుల కొరకు ప్రార్థించుట

రా – కళ్యాణి (చాయ : పరిశుద్ధాత్మను గోరుము) తా – ఆది

పరిశుద్ధాత్ముఁడ, లెమ్ము నీ – సంఘముపై నీ – వర దీవెనల నుంచుమీ చిరుత కాలపు సభ కా – పరు లొంది నీ యగ్ని – యరుల నెదిరించి చా – టిరి నీదు సత్యంబు ॥పరి॥

1. బలుఁడా యీ కాలంబునన్ – దివారాత్ర – ములు నీదు సేవకులున్ = నలు దిక్కులను దిరిగి – విలసిల్లు నీ వార్త – పలు జనాంగములకుఁ బ్రకటించు చుందురు ॥పరి॥

2. ప్రతిదేశము దిప్పుడు – ఉజ్జీవముఁ బడసిరి నీ బిడ్డలు = అతులుండు నీ పుత్రుఁ – డాజ్ఞాపించిన యట్లే – యతి తీవ్రతను వేఁడ అధిపా మాకొసఁ గుము॥పరి॥



3. పరిశుద్ధాత్మ బలంబును – వాక్యపు ధృతినిఁ – బడసిన బోధకులను = ఇరుల శక్తిని ద్రోసి – నరులను నీ తట్టు – మరలఁ జేసెదువారిఁ – ద్వరలోఁ బంపుము దేవ ॥పరి॥

4. నీ యాత్మ కాంతితోడఁ – బూర్వము వలెనే – దాయంగ మముఁ జేయుమా = యే యడ్డున్నను బాపి – యెలమి నింగిని జీల్చి – దాయుము మము స్వేచ్ఛ – దయచేసి నీ యొద్దఁ ॥పరి॥

5. జను లెల్ల నీ వాక్యపు – శక్తి నెఱింగి – ఘనపరపఁ ద్వరచేయుము = పెను సంఘములు లోక – మున నాటి యిశ్రాయేల్ – జనపు నిద్రను బాపు – జయ మొందు నీ వాక్కు ॥పరి॥

6. ఇల సంఘమున నెడారుల్ – కప్పుము దేవ – తొలఁగించు మాటంకము = అల నీ వాక్యమునకు – నడ్డంబు లేమియు – గలుఁగకుండఁగ నిమ్ము – ఘన సంఘాధ్యక్షుండ– ॥పరి॥

7. నీ సంఘమును నబద్ధ – బోధలనుండి – నిర్మలంబుగఁ గావుమా = గాసిఁ జేసెదు జీత – గాండ్లను బాపి నీ – భాసిల్లు నుద్యాన – వనముగ నుంచుమా ॥పరి॥

– కడియం గాబ్రియేలు

## 269 బోధకులకొరకైన ప్రార్థన

రా – శంకరాభరణము తా – ఆది

అడుగుచున్నా మో దేవ – కడు దయను గావఁ = జెడుగుల మైన మేము ని– న్నడుగుటకు నే బిడియ మొందము = అడుగుఁడి మీ కిడియెద నంచు – నాన తిచ్చిన వాగ్దానమునఁ గని ॥యడుగు॥

1. వేడు కలరఁగఁ గూడి నిను గొని – యాడి యడిగెడు నీదు భక్తులఁ = గోడు గని దయతోడ నెప్పుడు – వీడక నెరవేర్తు వని ని ॥న్నడుగు॥

2. సారె సారెకు నిన్ను విడిచి – ఘోర దురితపు భారమందుఁ = జేరి నిను మఱచితిమి గద మా – క్రూరత నెడ బాపు మని ని ॥న్నడుగు॥

3. దుష్టుడు మాతోడఁ బోరఁగ – శ్రేష్ఠ మగు మానిష్ఠ తోడుత = కష్ట మనక వాని గెల్వఁ – బుష్టిని బుట్టించు మని ని ॥న్నడుగు॥